# రాజైన యేసుక్రీస్తు చిన్న ఆసియాను సువార్తీకరించుట

## (Jesus Christ, the King, Evangelizes Asia Minor)

**అపొస్తలుల కార్యములు 13,14 అధ్యాయములు**

దేవుడు, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ, అపొస్తలులు, పౌలు, విశ్వాసులు, బర్నబా, యోహాను, మార్కు, యూదులు, అవిశ్వాసులు, విశ్వాసులు, అన్యులు.

**మొదటి దృశ్యము:** 13:1-3. అంతియొకయ సంఘములో ఆరాధన మరియుఉపవాస సమయములో "నేను బర్నబాను పౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేక పరచుడని" పరిశుద్ధాత్మ చెప్పియున్నాడు. ఈ సంఘములో అపొస్తలుడైన సౌలుతో పాటు ప్రవక్తలు బోధకులు ఉండిరి.

**రెండవ దృశ్యము:** 13:4-12. పౌలు, బర్నబా, యోహాను మార్కు పాపుకు వచ్చు వరకు కుప్ర దీవి అంతటా బోధించినారు. అక్కడ వారు సెర్గిపౌలు అను అధిపతిని మార్చిరి. అచ్చట వారు బర్‌యేసు అను గారడీ (ఎలుమ) వానిని గ్రుడ్డివానిగా చేసినారు.

**మూడవ దృశ్యము:** 13:13-52. పంపూలియాలోని పెర్గేకు వచ్చినప్పుడు యోహాను మార్కు వారిని విడిచి యెరూషలేము వెళ్ళిపోయినాడు. పౌలు, బర్నబా పిసిదియలోని అంతియొకయకు వచ్చి, సబ్బాతు దినమున "యూదా మతమునకు మార్పు చెందిన భక్తులైన" (మత ప్రవిష్టులు) యూదులతో కలిసిరి.

పౌలు సమాజ మందిరములో హాజరయిన వారిని "ఇశ్రాయేలీయులారా, దేవునికి బయపడు వారలారా" (మత ప్రవిష్టులు) అని సంబోధించినాడు.

1. ఐగుప్తులో దేవుని పిల్లలయిన ఇశ్రాయేలీయులతో తన ప్రసంగమును ప్రారంభించి వారి చరిత్ర కథను రాజైన దావీదు వరకు తీసుకొని వచ్చినాడు.
2. తరువాత విషయము: "అతని సంతానము నుండి దేవుడు తన వాగ్దానము చొప్పున ఇశ్రాయేలు కొరకు రక్షకుడగు యేసును పుట్టించెను." 23వచనము.
3. తరువాత పౌలు తన కథను యెరూషలేములో యేసు మరణపు చివరి వరకు తీసుకువెళ్ళినాడు. "అయితే దేవుడు మృతులలో నుండి ఆయననులేపెను. ఆయన గలిలయ నుండి యెరూషలేమునకు తనతో కూడ వచ్చిన వారికి అనేక దినములు కనబడెను; వారిప్పుడు ప్రజలయెదుట ఆయనకు సాక్షులైయున్నారు." 30, 31వ
4. "మీకు ఆయన ద్వారానే పాపక్షమాపణ ప్రచురమగుచున్నదనియు, మీరు మోషే ధర్మశాస్త్రము వలన ఏ విషయములలో నీతిమంతులుగా తీర్చబడలేకపోతిరో ఆ విషయములన్నిటిలో, విశ్వసించు ప్రతివాడును ఆయన వలననే నీతి మంతుడుగా తీర్చబడుననియు మీకు తెలియును గాక." 38,39 వచనాలు.

"మరుసటి విశ్రాంతి దినమున దాదాపుగా ఆ పట్టణమంతయు దేవుని వాక్యము వినుటకు కూడివచ్చెను." 44 వచనము.

1. యూదులు జనసమూహములను చూచి మత్సరముతో నిండుకొనిరి.
2. యేసు అన్యజనులకు వెలుగుగా ఉండాలని యెషయా నుండి పౌలు ఉదహరించినాడు. "అన్యజనులు ఆ మాట విని సంతోషించి దేవుని వాక్యమును మహిమ పరచిరి; మరియు నిత్యజీవమునకు నిర్ణయింపబడిన వారందరు విశ్వసించిరి." 48వ. లూకా 2:32 చూడండి.
3. "గాని యూదులు భక్తిమర్యాదలు గల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపిరి." 50వ. పౌలు బర్నబా తమ పాదధూళిని వారితట్టు దులిపివేసి ఈకొనియకు వచ్చిరి. 51వ. "అయితే శిష్యులు ఆనందభరితులై పరిశుద్ధాత్మతో నిండిన వారైరి." 52వ

చర్య: యేసు మాదిరి సువార్తీకరణ పౌలు బర్నబాల ద్వారా కొనిపోబడినది. 13వ అధ్యాయములో మనము చదువుతున్న ప్రణాళిక పరిశుద్ధాత్మద్వారా నడిపింపబడినది.

తండ్రి కోరినది యేసు, యేసు కోరినది పరిశుద్ధాత్మ ఎలా చేస్తున్నారో మన మెప్పుడూ మనస్సునందుంచుకొనవలెను. యోహాను 5:20; 16:13 చూడండి. రోమా 1:16 చదవండి. అపొ. కార్య. 13:19లో విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధ మొదటిగా చెప్పబడినదని గమనించండి.

**14 అధ్యాయము:** పిసిదియ అంతియొకయలో గొప్ప సంఘము కొరకు పునాది వేయ బడినట్లు కనిపించినప్పటికి, పౌలు బర్నబాలు యూదులచేత ఆ ప్రాంతము నుండి బహిష్కరింపబడినారు.

**మొదటి దృశ్యము: 14:1-7.** ఈకొనియలో బోధ. ప్రణాళిక ఇది వరకటివలె "మొదట యూదులు తరువాత అన్యులు." బోధకులు అద్భుత కార్యములు సూచనలు చేసినప్ప టికి, యూదులలో అధికభాగము యేసును మెస్సియాగా అంగీకరించలేదు. కొంత కాలము తరువాత సంఘ నిర్మాణము ప్రారంభమయినది, అయితే రాళ్ళతో కొట్టబడిన భయముతో బోధకులు పట్టణమును విడచివెళ్ళిరి.

**రెండవ దృశ్యము.** బోధకులు లుకయొనియ పట్టణములగు లుస్త్రకును దెర్బేకును, సువార్త వాక్యముతో తిన్నగా అన్య జనాంగము యొద్దకు వెళ్లినారు.

1. లుస్త్రలో కుంటివాని బాగుచేసి దేవుళ్ళుగా ఆహ్వానించబడినారు.
2. "అయ్యలారా, మీరెందుకీలాగు చేయుచున్నారు? మేము కూడ మీ స్వభావము వంటి స్వభావము గల నరులమే" అని బోధకులు అరచినారు. 15వ.

3. "మీరు ఈ వ్యర్థమైన వాటిని విడిచిపెట్టి ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవునివైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము." 15వ.
4. వారివిషయము. అబ్రాహాము కాలమునుండి దేవుడుఅన్యులను తమ మార్గములో నడువనిచ్చినప్పటికి, ఆయన ఇంకా వారి భౌతిక అవసరతలన్ని తీరుస్తున్నాడు.
5. సంఘపునాది వేయబడినదిగాని యూదులు కోపముతో రేగినందున పౌలు భయంకరమైన దెబ్బలుతిన్నాడు. అయినప్పటికి, గొప్ప విజయముతో దెర్బేలో బోధించుటకు వారు నెట్టబడినారు.

**మూడవ దృశ్యము.** 14:21-28. "తరువాత లుస్త్రకును, ఈకొనియకును అంతియొకయ కును తిరిగి వచ్చిరి."

చర్య: పౌలు బర్నబాలు "అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెను"అను దృక్పథముతో వారి మొదటి సువార్త ప్రయాణపు సారాంశమును చెప్పిరి. అపొ. కార్య. 14:22. ప్రార్థన ఉపవాసములతో పెద్దలు నియమింపబడిరి 14:23. ఈ విషయమును కచ్చితముగా మనస్సు నందుంచుకొనండి.

## చర్చ కొరకైన ప్రశ్నలు

**అపొ. కార్య. 13:1-3** ఈ ప్రత్యేక కథనం ఎక్కడ జరుగుతుంది?

ఎ. ఏమి చేయుటకు వారు సిద్ధపడుచున్నారు?

బి. ఈ సందర్భములో ప్రార్థనా ఉపవాస కలయిక వలన ప్రయోజనమేమిటి?

సి. ఈ గ్రంథకర్త చేత వ్రాయబడిన "కొండమీద ప్రసంగము" అను పేరుగల పుస్తకమును చూడండి. 4వ భాగము, మూడవ పాఠమునందు ఉపవాసమును చూడుము.

**13:4-12** ఈ దృశ్యములో పూర్తి పాత్రల యొక్క గుర్తింపు చూపు జాబితా వ్రాయుము.

ఎ. కథానాయకుడు, విరోధి అను శీర్షికల క్రింద పాత్రల జాబితానువిభజించుము.

బి. యేసు జట్టు యొక్క నాయకుడుగా ఎవరయ్యారు అను దానిని లూకా ఎలా సూచించినాడు?

సి. వారు మొదట సువార్త ఎవరికి బోధించిరి?

డి. కుప్ర దీవిలో క్రైస్తవుడైన అన్యుని పేరు చెప్పుము.

**13:13-52** యేసు సువార్తీకరణ జట్టు ఆసియాలో ప్రధాన భూభాగమునకు మారినది.

ఎ. లూకా వివరించిన వృత్తాంతము ఏ పట్టణములో జరిగినదో ఆ పట్టణం పేరు వ్రాయుము.

బి. ఈ పట్టణములో మొదటి సభ ఎక్కడ జరిగినది?

సి. బోధకునిగా లూకా ఎవరిని గుర్తించినాడు?

డి. లూకా ఈ పేరును గుర్తించిన పద్ధతిని ఎలా మార్చినాడు?

ఇ. ప్రసంగి తన పాఠమును ఏ విధానములో ప్రారంభించినాడు?

ఎఫ్. అతని సందేశములో యేసును ఎలా పరిచయము చేసినాడు?

జి. యేసు క్రీస్తు సువార్త ప్రకటించుట ప్రారంభించిన చోట పౌలు శ్రోతలను ఎలా సంబోధించినాడు?

హెచ్. యేసును గూర్చి అతను వ్రాసిన కొన్ని సూచనల జాబితా వ్రాయము.

ఐ. శ్రోతలకు అతడు ప్రకటించిన దానిని పౌలు వ్యక్తిగతముగా ఎలా అన్వయించినాడు?

జె. ఈ పాఠమునకు స్పందన ఏమిటి?

కె. ఒక వారము తరువాత పౌలు బర్నబాలు ప్రతికూల స్పందనను ఎందుకు పొందారు?

ఎల్. దీని తరువాత యేసు తన కప్పగించిన పరిచర్యను పౌలు ఎలా కొనసాగించినాడు?

యమ్. ఆ ప్రాంతము నుండి వ్యతిరేకులు వారిని తరిమి వేయక ముందు ఈ పరిచర్య ఎంత విజయవంతమైనది.

యన్. తమ దుష్టక్రియను జరిగించుకొనుటకు యూదులు ఉపయోగించు కొనినవాడని ఎవరిని లూకా గుర్తించినాడు?

ఓ. నిత్యజీవమును క్రొత్తగా పొందినవారు ఏ రెండు దీవెనలతోనింపబడ్డారు?

**అపొ. కార్య.14:1-7.** ఈ వృత్తాంతము పిసిదియ అంతియొకయలో జరిగిన దాని పునరుత్పత్తి ఎలా అయినదో వివరించుము.

**14:8-20.** ఇంతకి ముందు జరిగిన సువార్త సభలకంటె లుస్త్రలో జరిగిన సువార్త సభ ఎలా పూర్తిగా భిన్నమైనది.

ఎ. ఈ సువార్తీకరణ సభకు యేసు శ్రోతలను ఎలా ఏర్పాటు చేసినాడు?

బి. సంగతులు చేయిదాటి పోవుటకు మొదట ఏది కారణమైనది?

సి. "శుభవార్త" సందేశము యొక్క మొదటి సూచన ఏమిటి?

డి. ఈ అన్యజనులు తమ గత జీవితాలలో దేవుని గూర్చిన సత్యమును అడ్డగించినప్పటికి, దేవుడు వారి కొరకు ఏమిచేస్తున్నాడు?

ఇ. నీ జవాబును ఆధారము చేసుకొని వారి మొదటి "విశ్వాస నియమము" నకు ఏది అవసరమైనది?

ఎఫ్. వారి సహజ అవసరతల తృప్తి కొరకు దేవుడే ఆధారమని వారు ప్రజలతో చెప్పినప్పటికి, ప్రజలు చేయుటకు ఇంకా కలిగియున్న బలమైన వాడుక ఏమిటి?

జి. లుస్త్రలో కార్యక్రమ ముగింపునకు ఏమిజరిగినది మరియు తరువాత పౌలు, "అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెను" అని దుఃఖించుటకు కారణమేమిటి?

హెచ్. ఈ సువార్త ప్రయాణపు విజయమును లూకా ఎలా అంచనా వేశాడు?

ఐ. ప్రతి సంఘములో వారు నియమించిన నాయకత్వమేమిటి?

జె. పేతురు మరియు ఇతరులు కలిగియున్న అదే శక్తిని/ అధికారమును అపొస్తలుడుగా పౌలు కలిగియున్నప్పటికి, అతడు ఒక సంఘ సభ్యుడిగా పని చేసినాడు. పౌలు బర్నబాలు ఏ సంఘమునకు వారి ప్రయాణ సంతోషమును తెలియజేసినారు?